పేదలకు ఆపన్నహస్తం సీఎం రిలీఫ్ ఫండ్

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా మారిందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం వివేకానందనగర్‌లో తన కార్యాలయంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 మందికి మంజూరైన రూ.20,47,000 అందజేయడం సంతోషంగా ఉందన్నారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. సీఎం పేదల పక్షపాతి అని, సీఎం సహాయనిధి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది బిల్లులు చెల్లించలేని వారికి వెన్నుదన్నుగా నిలుస్తుందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అమ్మునగర్ తండా వాసులను ఆదుకోండి



జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): అమ్మునగర్ తండా వాసులకు డబల్ బెడ్రూంలు ఇచ్చి ఆదుకోవాలని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌ను కోరారు. ఫతేనగర్ డివిజన్‌కు చెందిన అమ్మునగర్ తండా వాసులతో కలిసి కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను గురువారం ఉదయం కలిశారు. నాలా పక్కనే ఉన్న గుడిసెల్లో నివాసముంటూ కంపును భరిస్తూ దుర్భర జీవితం గడుపుతున్న వారిని ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. అమ్మునగర్‌లో 130 కుటుంబాలు ఉంటాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లక్కీ డిప్ ద్వారా డబల్ బెడ్రూంలు ఇచ్చేందుకు 65 మందిని ఎంపిక చేసినట్లు గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డబల్ బెడ్రూం ఇండ్ల ఊసే లేదని ఆరోపించారు. నాలా పక్కనే బతుకులీడుస్తున్న బస్తీ వాసులకు కైత్లాపూర్ నిర్మించిన డబల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ బస్తీ వాసులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు గౌడ నాయక్, మోత్యానాయక్, పీటర్ నాయక్, గంసు, పార్వతమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ నవజీవన్‌నగర్‌లో ఉన్న విజయగణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇప్పటి వరకు ఆలయంలో ఉన్న విగ్రహాన్ని మార్చి గురువారం లక్ష్మీగణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజల్లో బీజేపీ నాయకులు

ఉమామహేశ్వర స్వామి ఆలయంలో జరిగిన లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, బీజేపీ నాయకులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్, బీజేపీ నాయకులను పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో నవజీవన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి రాజూపటేల్, బీజేపీ నాయకులు, డివిజన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తిరంగా ర్యాలీని విజయవంతం చేద్దాం : వడ్డేపల్లి



తిరంగా ర్యాలీ సన్నాహక సమావేశంలో రాజేశ్వర్‌రావుతో బీజేపీ నాయకులు

బాలానగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17న ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కొంపల్లి ఏ.ఎం.ఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల మతాలు, పార్టీల కతీతంగా ప్రజలు అన్ని పార్టీల నాయకులు తిరంగా ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ సమైక్యత భావాన్ని సగర్వంగా చాటాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

ఓపెన్‌నాలా పూడికతీత పనుల పరిశీలన



నాలా పూడికతీత పనుల పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయకాలనీ నుండి ఎల్లమ్మచెరువు వరకు ఉన్న ఓపెన్ నాలా పూడికతీత పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఓపెన్ నాలా పూడికతీత పనులను వర్షాకాలానికి ముందే పూర్తిచేస్తామన్నారు. వరదనీరు సాఫీగా వెళ్లేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు గుడ్ల శ్రీనివాస్, జగదీష్, పోశెట్టిగౌడ్, రవీందర్, వర్క్ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణా కేంద్రాల అడ్డా.. కేపీహెచ్‌బీ

- భోజన, వసతి గృహాలకు పెరుగుతున్న డిమాండ్
- పోటీ పరీక్షల నేపథ్యంలో సందడి

బాలానగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ శిక్షణాకేంద్రాలకు అడ్డాగా మారింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల ప్రకటనలతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, గ్రూప్స్, టెట్, డీఎస్సీ, డీఎడ్, బీఎడ్, సెట్‌లు, బ్యాంకింగ్ ట్రాన్స్‌కో, జెన్‌కో ఇలా ఏ పోటీ పరీక్ష ప్రకటన వెలువడినా జాబ్‌కు సంబంధించిన శిక్షణ కోసం యువతీ యువకులు కేపీహెచ్‌బీ కాలనీ శిక్షణా కేంద్రాలకు తరలి వస్తుండడంతో శిక్షణ కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంటోంది. ఒకప్పుడు దిల్‌సుక్‌నగర్, ఎస్సార్ నగర్, అమీర్‌పేట శిక్షణా కేంద్రాలకు అడ్డాగా ఉండేది.. కానీ ఇప్పుడు కేపీహెచ్‌బీని ఎంచుకుంటున్నారు. కోచింగ్ సెంటర్లకు అనుసంధానంగా హాస్టళ్లు, కర్రీ పాయింట్లు లెక్కకు మించి వెలుస్తుండడంతో ఉద్యోగమే లక్ష్యంగా భావించే యువత రాష్ట్రంలోని నలు మూలల నుంచి ఇక్కడికి వస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇక్కడ 20 నుంచి 30కి పైగా శిక్షణ కేంద్రాలుండగా వీటిలో సుమారు 3 వేల మందికి పైగా శిక్షణ తీసుకుంటున్నట్లు సమాచారం. కేపీహెచ్‌బీ శిక్షణా కేంద్రాలకు అనువుగా ఉండడంతో వివిధ సబ్జెక్టుల్లో నిపుణులుగా పేరొందిన పలువురు ఇక్కడ తమ శాఖలను తెరిచి కోచింగ్‌తో పాటు అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఉత్తర, దక్షిణ భారత్‌ల నుంచి చాలా మంది వస్తుండడంతో కేపీహెచ్‌బీకి ఓ ప్రత్యేకత సంతరించుకుంటోంది.



కేపీహెచ్‌బీ బస్టాప్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్‌లు, శిక్షణా కేంద్రాలు

కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, అద్దెగదులు

ఆసియా ఖండంలోనే అతి పెద్ద కాలనీగా ఎదిగిన కేపీహెచ్‌బీ కాలనీలో అన్ని వసతులు ఉన్నాయి. టెన్త్, ఇంటర్ పాసైన తమ పిల్లలను కేపీహెచ్‌బీ దీని పరిసర ప్రాంతాల్లో ఉన్న జూనియర్, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల అవసరాలకు అనుగుణంగా హాస్టళ్లు, అద్దె గదులు, శిక్షణా కేంద్రాలు, స్టేషనరీ, షాపింగ్ మాల్స్, బట్టల దుకాణాలు, వైద్యం కోసం ఆసుపత్రులు, మల్టీప్లెక్స్‌లు, బుక్‌స్టాల్స్ ఇలా ఒకటేంటి అన్నీ అందుబాటులో ఉన్నాయి.

అనుకూలంగా రవాణా వ్యవస్థ

కేపీహెచ్‌బీ కాలనీ రవాణా వ్యవస్థకు అనుకూలంగా ఉంది. ఇక్కడ్నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సీబీఎస్, జూబ్లీ బస్ స్టేషన్‌కు వెళ్లేందుకు టీఎస్ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్లు అందుబాటులో ఉన్నాయి. కేపీహెచ్‌బీ నుంచి ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు సర్వీసు బస్సులు ఉన్నాయి. ఎంఎంటీఎస్ రైలు సౌకర్యం కూడా ఉంది.

అన్ని వసతులు అందుబాటులో



కేపీహెచ్‌బీలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయి. అందుకే ఇక్కడికి రావాలని అందరూ ఇష్ట పడుతున్నారు. తమ పిల్లలకు ఇక్కడే రక్షణగా ఉంటుందని విద్యార్థుల తల్లితండ్రులు ఇక్కడి పరిసర ప్రాంతాల్లోని విద్యా సంస్థలు, శిక్షణా కేంద్రాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. - ఆరోగ్యరెడ్డి, హాస్టల్ నిర్వాహకుడు, ధర్మారెడ్డి కాలనీ

జావా కోచింగ్ తీసుకుంటున్నా



బీటెక్ పూర్తి చేసి జావా కోచింగ్ తీసుకుంటున్నా. ఒక్కడినే ఎలా ఉండాలని బాధపడే వాణ్ని. కొద్ది రోజులు బెంగగా ఉండేది. కానీ ఇప్పుడు అలాలేదు. చాలా మంది ఫ్రెండ్స్ అయ్యారు. ఒకరి బాధలు ఒకరం అర్థం చేసుకుంటున్నాం.

- ఆర్.విజయ్‌కుమార్, కేపీహెచ్‌బీ

ఇప్పుడు దేశ విదేశాల్లో కేపీహెచ్‌బీ తెలుసు



ఒకప్పుడు కేపీహెచ్‌బీ అంటే కొద్ది మందికే తెలుసు. ఇప్పుడు దేశ విదేశాల వారికి తెలుసు. ఇక్కడ అన్ని రంగాల వారికి కావలసిన శిక్షణా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడకు వచ్చిన చాలా మంది గవర్నమెంట్ జాబ్‌కు సంబంధించిన కోచింగ్‌లు తీసుకుంటూ పార్ట్‌టైం జాబ్‌లు చేసుకుంటున్నారు.

- వేణు, వైష్ణో జిరాక్స్ సెంటర్, నిర్వాహకుడు

ప్రేమించిన అమ్మాయి దక్కలేదని..

ప్రియురాలి భర్తను హత్య చేసిన నిందితుడి అరెస్టు



నిందితుడు పవన్



కేసు వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): ప్రేమించిన అమ్మాయి దక్కకపోగా, వివాహం చేసుకొని తన ముందే సంతోషంగా ఉండటం ఓర్చుకోలేక ఆమె భర్తను హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ వివరాలు వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామం అడవిపూడికి చెందిన పంపన అయ్యప్ప స్వామి అలియాస్ పవన్‌కుమార్ (27) సుమారు 8ఏళ్ల క్రితం తమ ఊరికే చెందిన శ్రావణ సంధ్యను ప్రేమించాడని, ఆమెను వివాహం చేసుకోవాలని భావించగా యువతి తల్లి అందుకు నిరాకరించి వెంకటరమణకు ఇచ్చి వివాహం చేశారని తెలిపారు. ప్రేమించిన యువతి దక్కకపోవడంతో పవన్‌కుమార్ మద్యానికి బానిసయ్యాడన్నారు. ఈ క్రమంలో బతుకు దెరువు కోసం తమ గ్రామం నుండి ఆరునెలల క్రితం వెంకటరమణ తన భార్యతో కలిసి కేపీహెచ్‌బీ కాలనీ భగత్‌సింగ్‌నగర్‌కు వచ్చి జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. పవన్ సైతం ఊరి నుండి వచ్చి వారికి సమీపంలోని సర్దార్‌పటేల్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడని, ఇటీవల పవన్‌కు శ్రావణ సంధ్య కనిపించడంతో ఆమె వెనుకాల పడగా, తన భార్యకు దూరంగా ఉండాలని వెంకటరమణ పలు మార్లు పవన్‌ను హెచ్చరించాడన్నారు. తాను ప్రేమించిన అమ్మాయి తన కళ్లముందే భర్తతో సంతోషంగా ఉండటం, తనను కలిసేందుకు యత్నిస్తే భర్త అడ్డుపడుతుండటంతో పవన్ వెంకటరమణ అడ్డు తొలగించుకోవాలని భావించాడని తెలిపారు. ఈనెల 11న వెంకటరమణ తన తోడల్లుడు ఇంటిలో ఉండగా పక్కనే ఉన్న పార్క్‌లో పవన్ తన నలుగురు స్నేహితులతో కలిసి మద్యం తాగి అల్లరి చేయగా వెంకటరమణ వారిని వారించాడని తెలిపారు. ఇదే అదునుగా భావించిన పవన్ తనవద్ద ఉన్న కత్తితో వెంకటరమణ ఛాతీపై దాడి చేయగా తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు హత్యకు సహకరించిన నలుగురిని రెండురోజుల క్రితం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా పవన్‌ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు పవన్ నుండి సెల్‌ఫోన్, కత్తి స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. హత్య కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన పోలీసులను డీసీపీ అభినందించారు.

జేఎన్‌టీయూ డైరెక్టర్లకు స్థానచలనం

హైదరాబాద్ సిటీ, మే 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో పలు విభాగాల డైరెక్టర్లకు స్థాన చలనం కల్పిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఆర్‌అండ్‌డీ డైరెక్టర్‌గా ఉన్న కంప్యూటర్ సైన్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ కామాక్షిప్రసాద్‌కు అకాడమిక్ అఫైర్స్ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. దీంతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సపోర్ట్ అండ్ డెవలప్‌మెంట్, యూజీసీ అఫైర్స్ విభాగాలకు ఆయన్ను ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా నియమించారు. అలాగే, ఆర్‌అండ్‌డీ విభాగం డైరెక్టర్‌గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎ.చెన్నకేశరెడ్డి నియమితులయ్యారు. యూజీసీ అఫైర్స్, అకాడమిక్ అఫైర్స్ విభాగాల బాధ్యతల నుంచి తాజాగా వైదొలిగిన డైరెక్టర్లను క్యాంపస్ కళాశాల్లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు.

భవనం సీజ్ చేసినా పనులు చేయడంపై ఆగ్రహం

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): వసంతనగర్‌లో ప్లాట్‌నెంబర్ 263కు రెండుసార్లు నోటీసులు ఇచ్చి సీజ్ చేసినా పనులు జరగడంపై మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న కేపీహెచ్‌బీ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సదరు భవనాన్ని ఈనెల 16న 10.30గంటలకు కూల్చివేస్తున్నామని అందుకు సంబంధించి పోలీసుల బందోబస్తు ఇవ్వాలని కోరారు. సీజ్ చేసినా వాటిని తొలగించి పనులుచేయడంపై జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారి నుంచి సర్కిల్ అధికారులకు తీవ్ర ఒత్తిడి నెలకొంది.




వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భవ్యాస్ ఆనంద్ ప్రసాద్ దంపతులు

ఘనంగా భూసమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం

వార్షిక బ్రహ్మోత్సవాలు

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): శ్రీశ్రీ భూసమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం భవ్యాస్ తులసీ వనంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు స్వామి వారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవనం, అగ్ని ప్రతిష్ఠ, వాస్తు హోమం, ధ్వజారోహణం, శేషవాహనోత్సవ కార్యక్రమాలు టీటీడీ ఆగమ పండితులచే ఘనంగా నిర్వహించారు. ఆనంద్ ప్రసాద్, కృష్ణకుమారి దంపతుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో తులసీవనం వాసులు, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు
కార్పొరేట్‌కు దీటుగా ప్రతిభ కనబర్చారు

- అధిక ధరలకు పుస్తకాలు విక్రయించరాదు
- యూనిఫాం పాఠశాలల్లోనే కొనాలని ఒత్తిడి చేయరాదు
- ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీఈఓ విజయ కుమారి



ఇంటర్వ్యూ...

అల్లాపూర్, మే 15 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల అనంతరం బడులు పునః ప్రారంభం కానున్న తరుణంలో స్కూళ్లకు వసూళ్ల పండగ మొదలు కానుంది. అల్లాపూర్, మూసాపేట పరిసర ప్రాంతాల్లోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా పుస్తకాలు, కాపీలు, స్కూలు యూనిఫాంలంటూ పేద విద్యార్థుల నడ్డి విరిచేందుకు సిద్ధమవుతున్నాయి.అయితే, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ మొదలు యూనిఫాం, షూస్.. ఇలా ప్రతీది పాఠశాలల్లో లేదా వారు సూచించిన షాపుల్లోనే కొనాలన్న నిబంధనలు లేవని, విద్యార్థుల తల్లిదండ్రులు తమకు నచ్చిన చోట కొనుగోలు చేయవచ్చని మేడ్చల్ జిల్లా విద్యా అధికారి విజయ కుమారి స్పష్టం చేస్తున్నారు. 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఫీజులు, పుస్తకాలు తదితర సందేహాలను నివృత్తి చేశారు.

ఆంధ్రజ్యోతి: పుస్తకాలు స్కూళ్లలో విక్రయించవచ్చా?

విజయకుమారి: పాఠ్యపుస్తకాలు స్కూళ్లలో విక్రయించవచ్చు. అయితే, వాటి ధర నిర్ణీత ఎంఆర్‌పీ మించకూడదు. స్టేషనరీని తమ స్కూల్లోనే కొనాలని పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి తేకూడదు.

ఆంధ్రజ్యోతి: స్కూల్ యూనిఫాంల విషయం ఏంటి?

విజయకుమారి: యూనిఫాం అంటే విద్యార్థులంతా సమానం అనే అర్థం వచ్చేలా ఒక రకమైన దుస్తులు ధరించాలి. స్కూల్‌లో వీటిని విక్రయించడం సరికాదు. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఉద్యోగం వల్ల బిజీగా ఉండటంతో తమ పిల్లలకు స్కూల్లోనే యూనిఫాం లభిస్తే బాగుండునని భావిస్తారు. అలాంటి వారి సౌకర్యార్థం వర్తకులు స్కూల్‌లోనే ఒకట్రెండు రోజు యూనిఫాంను విక్రయిస్తుంటారు. వీరి వద్దే విద్యార్థులు తప్పనిసరిగా కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేయరాదు.

ఆంధ్రజ్యోతి: స్కూల్ ఫీజుల విషయంలో సీలింగ్‌లు ఉన్నాయా?

విజయకుమారి: జీఓ నెం.91 అనుసరించి గతంలో ఫీజులు నిర్ణయించారు. అయితే, ప్రస్తుతానికి ఒక తరగతికి ఇంత ఫీజు అన్న నిబంధనేది లేదు. అలా అని అడ్డగోలుగా ఫీజులు వసూలు చేయకూడదు.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లను మెరిట్ ఆధారంగా నియమిస్తారు. అయినా ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలకన్నా వెనకబడి ఉండటానికి కారణం ఏమిటి?

విజయకుమారి: పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ మూడు ప్రధాన కారణాలపై ఆధారపడి ఉంటుంది. వాటిలో మొదటిది విద్యార్థుల హాజరు. రెండోది ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి. మూడో కారణం మల్టీగ్రేడింగ్. పేదరికం తదితర కారణాల విద్యార్థులు పాఠశాలకు హాజరు కావడం లేదన్నారు. మల్టీగ్రేడింగ్ అంటే.. ఒకే ఉపాధ్యాయుడు రెండు, అంతకు మించి తరగతులను నిర్వహించడం వల్ల కూడా బోధనలో నాణ్యత పడిపోతుంది.

ఆంధ్రజ్యోతి: మీ జిల్లాలో మంచి ఫలితాలు వచ్చిన పాఠశాలలు ఏవి?

విజయకుమారి: మూసాపేట, కూకట్‌పల్లి స్కూళ్లలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు. కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా వారు మార్కులు సాధించారు. మూసాపేటలో ఓ విద్యార్థినికి 579 మార్కులతో జిల్లాలోనే టాపర్‌గా నిలిచింది. బబ్బుగూడలోని జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినప్పటికీ కొందరి మాతృభాష ఒడియా కావటం, వాళ్లు గతేడాది, రెండేళ్ల క్రితమే తెలుగుకు పరిచయం అవటంతో పరీక్షల్లో తడబడ్డారు.

నాలాలోని చెత్తను తొలగించాలి

అల్లాపూర్, మే 15 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగం గురువారం రాజీవ్‌గాంధీ నగర్, సఫ్దర్ నగర్‌ల్లో పర్యటించారు. వచ్చే వానా కాలంలో వరద నీరు సాఫీగా పారేందుకు వీలుగా నాలాలోని చెత్తను తొలగించాలని అధికారులను కోరారు. బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్, జీహెచ్‌ఎంసీ అధికారులు ఏఈ రంజిత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బలరాం, జలమండలి గాయత్రి నగర్ సెక్షన్ మేనేజర్ అన్వేత్ కుమార్, జాకిర్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకుల అరెస్టు

బాలానగర్, మే 15(ఆంధ్రజ్యోతి): బాలానగర్ వినాయకనగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం సాయంత్రం పట్టుకున్నారు. తమ సిబ్బందితో కలిసి దాడి చేసి యువకులను పట్టుకొని వారి నుంచి 1.306 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని టాస్క్‌ఫోర్స్ ఎస్సై సంధ్యారాణి తెలిపారు. ముగ్గురినీ బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. నిందితులు యోగేంధర్, దేవరకొండ విశాల్, ఉప్పురితిక్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని బాలానగర్ ఎక్సైజ్ సీఐ డి. వేణుకుమార్ తెలిపారు.

బాచుపల్లి బంగారం వర్తకుడిపై కేసు నమోదు

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): హోల్‌సేల్ బంగారు దుకాణాల వర్తకుల నుండి గోల్డ్ తీసుకొని వారికి సకాలంలో డబ్బులు చెల్లించకుండా ఓ వ్యాపారి గోల్డ్‌తో సహా ఉడాయించిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో చోటుచేసుకుంది. రాజస్థాన్‌కు చెందిన నితీష్‌జైన్ ప్రగతినగర్‌లో కుటుంబంతో సహా నివాసం ఉంటూ చేతన్ జూవెలరీస్ దుకాణం నిర్వహిస్తున్నాడు. నితీష్‌జైన్, బంగారు టోకు వర్తకుల నుండి బంగారం అరువుకు తీసుకొని, వినియోగ దారులకు విక్రయించి తిరిగి వారికి డబ్బులు చెల్లించేవాడు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నెంబర్2లోని రిషబ్ జువలర్స్ నుండి సుమారు 500 గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకొని వెళ్లి ఆరు నెలలు గడిచినా డబ్బులు చెల్లించలేదు. 10వ తేదీన నుండి నితీష్ తన దుకాణం తెరవక పోవడం, ఇంటికి కూడా తాళం వేసిఉంది. కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా స్విచ్ ఆఫ్ రావడంతో తాము మోసపోయామని గ్రహించి జువలర్స్ యజమానులపై గురువారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రగతి నగర్‌లో రాధారాణి అనే మహిళ రూ.32 లక్షల విలువైన బంగారు ఆభరణాలు తయారీ చేసేందుకు ఆర్డర్ ఇవ్వగా, ఆ మొత్తం తీసుకొని ఉడాయించడటంతో బాధితురాలు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదుచేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇదే విధంగా నితీష్‌జైన్ పలువురు వ్యాపారులు, వినియోగ దారుల నుండి బంగారం, డబ్బులు పెద్ద మొత్తంలో తీసుకుని ఉడాయించినట్లు తెలుస్తుంది.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి: హన్మంత్ రెడ్డి

గాజులరామారం, మే 15 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లో రూ. 22 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారం భించారు. తమ కాలనీలో సీసీ రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని, రోడ్డును మంజూరు చేయించాలని కైసర్‌నగర్‌వాసులు గతంలో హన్మంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో ఆయన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా, కొత్త రోడ్డు వేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించారు. కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, సంజీవరెడ్డి, శివ, షఫీ, ఇమ్రాన్, సమీర్‌ఖాన్, మహేందర్, ఆసీఫ్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు

సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన

దుండిగల్, మే 15 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ గ్రామ పరిధిలోని నాగులూరు గ్రామంలో ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంలో మెలకువలు, సాంకేతిక పరిజ్ఞానం, పాడి, పంట సమగ్ర వ్యవసాయ పద్ధతులపై గురువారం అవగాహన కల్పించారు. నూతన వంగడాలు నాటడం, చీడ పురుగులను తట్టుకునే రకాలను సాగు చేయడం, భూసార పరీక్షల అవశ్యకత, వరిలో ప్రధాన ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల వాడకం, జీవన ఎరువుల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శైలజ, మండల వ్యవ సాయాధికారి యాదగిరి, గ్రామానికి చెందిన రైతులు భరత్, సుధాకర్, దేవేందర్, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు కావ్య, సుష్మ పాల్గొన్నారు.



రోడ్డు మధ్యలో విరిగి పోయిన ప్లాస్టిక్ పోల్స్

సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేయాలి

గాజులరామారం, మే 15 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై ప్లాస్టిక్ పోల్స్‌ను ఏర్పాటు చేశారు. అయితే, వాహనదారులు ఆ పోల్స్‌పై నుంచి వాహనాలను నడిపి విరగ్గొడుతున్నారు. గాజులరామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ నుంచి ద్వారకానగర్ కమాన్ వరకు వేల రూపాయలు ఖర్చు చేసి ట్రాఫిక్ పోలీసులు వాహనాలు వెళ్లేందుకు వీలుగా రోడ్డు మధ్యలో ప్లాస్టిక్ పోల్స్‌ను ఏర్పాటు చేశారు. కొందరు వాహనదారులు రోడ్డుపై ఇష్టానుసారం వాహనాలను నడుపుతూ వాటిని ఢీకొడుతున్నారు. వేగంగా వస్తున్న వాహనదారులకు రోడ్డుపై ఉన్న ప్లాస్టిక్ పోల్స్ దగ్గరకు వచ్చే వరకు కనపడటం లేదని, దగ్గరకు వచ్చాక వాటిని గమనించి సడన్ బ్రేక్ వేయడంతో వెనుక వచ్చే వాహనాలు వీరి వాహనాన్ని ఢీకొట్టి ప్రమాదం జరుగుతోందని స్థానికులు చెప్తున్నారు. ఇలా ఉండగా, ఈ ప్లాస్టిక్ పోల్స్‌కు బదులు సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని మల్లారెడ్డినగర్‌వాసులు అంటున్నారు.



రోడ్డుపై గుంతల్లో చేరిన మురుగునీరు

అధ్వానంగా వార్డు ఆఫీసు రోడ్డు

గాజులరామారం, మే 15 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం వార్డు ఆఫీసు రోడ్డు అధ్వానంగా మారింది. డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతూ గుంతల్లో చేరుతుండటంతో ప్రజలు నడిచి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రెండు వారాల నుంచి ఈ సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వివిధ పనుల నిమిత్తం ప్రజలు వార్డు కార్యాలయానికి వచ్చి వెళ్తుంటారు. రోడ్డుపై డ్రైనేజీ నీరు పారుతుండటంతో వాహనాలను నడిపేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ లీకేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కొంపల్లిలో జోరుగా అక్రమ డ్రైనేజీ కనెక్షన్లు

● రాత్రికి రాత్రే కలిపేసుకుంటున్న వైనం

పేట్‌బషీరాబాద్, మే 15 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో మురుగు నీటి అక్రమ కనెక్షన్ల దందా 'మూడు పువ్వులు- ఆరు కాయలు' అన్న చందంగా కొనసాగుతోంది. మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొందరు అక్రమంగా డ్రైనేజీ కనెక్షన్లు కలుపుకుంటున్నారు. ఇదే క్రమంలో ఇటీవల దూలపల్లిలోని సబ్-స్టేషన్ సమీపంలోని ఓ ఖాళీ స్థలంలో ఎలాంటి నిర్మాణం చేపట్టక ముందే డ్రైనేజీ పైప్‌లైన్ వేసేందుకు రోడ్డును తవ్వుతుండగా పక్కనే ఉన్న ఖాళీ స్థలం యజమాని తన అనుమతి తీసుకుండా తన స్థలం లోంచి పైప్‌లైన్ ఎలా వేస్తారని పనులను అడ్డుకున్నాడు. దీంతో పనులను నిలిపి వేసిన మురుగు నీటి పైప్‌లైన్ వేస్తున్న యజమాని స్థల యజమానితో మాట్లాడుకొని మరునాడు రాత్రికి రాత్రే పనులను పూర్తి చేసుకున్నాడని స్థానికులు తెలిపారు. గతంలో సెంట్రల్ పార్కులో అక్రమంగా వేసిన డ్రైనేజీ పైప్‌లైన్‌పై మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ కూర్చొని నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది చేతి వాటంతోనే మురుగు నీటి అక్రమ కనెక్షన్ల దందా నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మురుగునీటి కనెక్షన్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మురుగు నీటి పైప్‌లైన్ కోసం తవ్విన రోడ్డు

ఒకప్పుడు బండరాళ్లు.. పిచ్చిమొక్కలు

నేడు ఆహ్లాదానికి నెలవు

ఉదయం, సాయంత్రం వాకర్స్‌తో రద్దీ ● ఓపెన్ జిమ్‌లో స్థానికుల వ్యాయామం

అందరినీ ఆకట్టుకుంటున్న మహదేవపురం పార్కు



గాజులరామారం, మే 15 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు బండరాళ్లు.. మట్టిగుట్టలో నిండి ఉండే ఆ ప్రదేశం నాయకులు, అధికారులు, సంక్షేమ సంఘాల కృషితో నేడు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కుగా రూపు దిద్దుకుంది. గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం కాలనీ 1975లో గ్రామ పంచాయతీ లేఅవుట్ ప్రకారం ఏర్పడింది. ప్రజల అవసరార్థం అప్పటి సంక్షేమ సంఘాల నాయకులు కాలనీ చుట్టూ 14 పార్కులు ఏర్పాటు చేసేందుకు స్థలాలను వదిలారు. అప్పటి నుంచి ఆ స్థలాలు పిచ్చి మొక్కలు, బండరాళ్లతో నిండి ఉండేవి.



మహదేవపురం పార్కు ముఖద్వారం వద్ద అసోసియేషన్ సభ్యులు

- 2018లో మహదేవపురం కాలనీ ఫేజ్-3 వారు అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకుని సుమారు 3500 గజాల స్థలంలో పార్కు ఏర్పాటు కోసం ఇంటింటికీ చందాలు వేసుకుని రూ.3.50 లక్షలు పోగు చేశారు. పార్కు స్థలంలో ఉన్న రాళ్లు, పిచ్చి మొక్కలను తొలగించి గుంతలను మట్టితో పూడ్చి చదును చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు రూ.90 లక్షలతో పార్కును అభివృద్ధి చేసి ఇటీవల కాలంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి ప్రారంభించారు.
- మహదేవపురం కాలనీవాసులే కాకుండా దేవేందర్‌నగర్‌లోని పలు బస్తీలు, మల్లారెడ్డినగర్ ఫేజ్-1, గాజులరామారం ప్రజలకు ఈ పార్కు అందుబాటులోకి వచ్చింది. ఎటు చూసినా పిల్లలు, పెద్దలతో నిత్యం రద్దీగా మారింది. పచ్చని మొక్కలు, పిల్లలకు ఆట వస్తువులు, ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు.



ఆకట్టుకుంటున్న పూల మొక్కలు



చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు

మిగతా పార్కులను అభివృద్ధి చేయాలి

కాలనీవాసుల కోసం అసోసియేషన్ ఆధ్వర్యంలో 14 పార్కు స్థలాలను వదిలితే అందులో 4 పార్కులు మాత్రమే అభివృద్ధి చెందాయి. మిగతా స్థలాల్లో అధికారులు పార్కులను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తే బాగుంటుంది. - దుగ్యాల ప్రసాద్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

అందరికీ ఉపయోగకరం



అన్ని వయసుల వారికి ఈ పార్కు ఎంతగానో ఉపయోగకరంగా మారింది. ఉదయం, సాయంత్రం సమయాల్లో మాకాలనీతోపాటుపరిసర ప్రాంతాల్లోని కాలనీవాసులు ఈ పార్కుకు వచ్చి వాకింగ్‌తో పాటు జిమ్ చేస్తున్నారు. ఆట వస్తువులతో పిల్లలు సరదాగా ఆడుకుంటున్నారు.
- వెంకట్‌రెడ్డి, మహదేవపురం అసోసియేషన్ సభ్యులు



పిల్లల కోసం ఏర్పాటు చేసిన జారుడు బండ

కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా మార్పులేదు

● కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై ఎమ్మెల్యే వివేకానంద్ విమర్శలు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, మే 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, అనాలోచిత నిర్ణయాలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పాలకుల్లో ఎలాంటి మార్పు రావడం లేదని బీఆర్ఎస్ పార్టీ విప్ , ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విమర్శించారు. గురువారం కుత్బుల్లాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను కోర్టులు ఎప్పటికప్పుడు తప్పు పడుతూనే ఉన్నాయని, కంచె గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలనే కాదు, కోర్టులను కూడా తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడమే అబద్ధాల పునాదులపై వచ్చిందని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా అభివృద్ధిని మరిచిపోయి బీఆర్ఎస్‌పై బురద జల్లడమే ఉద్యమంగా ఆ పార్టీ నాయకులు పెట్టుకున్నారని ఎమ్మెల్యే వివేకానంద్ ఆరోపించారు. ఇప్పుడు మళ్లీ ధరణిపై విచారణ జరిపిస్తామని ప్రభుత్వ పెద్దలు అంటున్నారని, ఇప్పటికే గత ప్రభుత్వంపై 10కి పైగా విచారణలు చేయించిన కాంగ్రెస్ పాలకులు ఒక్కదానిలో కూడా అక్రమాలు జరిగినట్టు రుజువు చేయలేకపోయారని విమర్శించారు. ఇక నుంచి అయినా బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలుమాని ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు ఎమ్మెల్యే సూచించారు.

మట్టిని తవ్వి.. వదిలేశారు!

గాజులరామారం, మే 15 (ఆంధ్రజ్యోతి) : డ్రైనేజీ పనుల కోసం మ్యాన్‌హోళ్లను తవ్వి, నూతన మ్యాన్‌హోళ్లు ఏర్పాటు చేసిన అధికారులు.. మట్టిని రోడ్డుపైనే వదిలి వేయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గాజులరామారంలోని రాంకీ ముందున్న ప్రధాన రోడ్డు మూలమలుపు వద్ద వారం రోజులుగా రోడ్డుపై తవ్వి పడేసిన మట్టి, కంకర దర్శనం ఇస్తున్నాయి. దీంతో వాహనదారులు రాత్రి సమయంలో ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు చెప్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న మట్టి, కంకరను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై తవ్వి వదిలేసిన కంకర, మట్టి

బంగారం వర్తకుడిపై కేసు నమోదు

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): హోల్‌సేల్ బంగారు దుకాణాల వర్తకుల నుండి గోల్డ్ తీసుకొని వారికి సకాలంలో డబ్బులు చెల్లించకుండా ఓ వ్యాపారి గోల్డ్‌తో సహా ఉడాయించిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో చోటుచేసుకుంది. రాజస్థాన్‌కు చెందిన నితీష్‌జైన్ ప్రగతినగర్‌లో కుటుంబంతో సహా నివాసం ఉంటూ చేతన్ జూవెలరీస్ దుకాణం నిర్వహిస్తున్నాడు. నితీష్‌జైన్, బంగారు టోకు వర్తకుల నుండి బంగారం అరువుకు తీసుకొని, వినియోగ దారులకు విక్రయించి తిరిగి వారికి డబ్బులు చెల్లించేవాడు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నెంబర్2లోని రిషబ్ జువలర్స్ నుండి సుమారు 500 గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకొని వెళ్లి ఆరు నెలలు గడిచినా డబ్బులు చెల్లించలేదు.

10వ తేదీన నుండి నితీష్ తన దుకాణం తెరవక పోవడం, ఇంటికి కూడా తాళం వేసిఉంది. కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా స్విచ్ ఆఫ్ రావడంతో తాము మోసపోయామని గ్రహించి జువలర్స్ యజమానులపై గురువారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రగతినగర్‌లో రాధారాణి అనే మహిళ రూ.32 లక్షల విలువైన బంగారు ఆభరణాలు తయారీ చేసేందుకు ఆర్డర్ ఇవ్వగా, ఆ మొత్తం తీసుకొని ఉడాయించడటంతో బాధితురాలు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదుచేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇదే విధంగా నితీష్‌జైన్ పలువురు వ్యాపారులు, వినియోగ దారుల నుండి బంగారం, డబ్బులు పెద్ద మొత్తంలో తీసుకుని ఉడాయించినట్లు తెలుస్తుంది.



నిందితులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

బాలానగర్, మే 15(ఆంధ్రజ్యోతి): బాలానగర్ వినాయకనగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం సాయంత్రం పట్టుకున్నారు. తమ సిబ్బందితో కలిసి దాడి చేసి యువకులను పట్టుకొని వారి నుంచి 1.306 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని టాస్క్‌ఫోర్స్ ఎస్సై సంధ్యారాణి తెలిపారు. ముగ్గురినీ బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. నిందితులు యోగేందర్, దేవరకొండ విశాల్, ఉప్పురితిక్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని బాలానగర్ ఎక్సైజ్ సీఐ డి. వేణుకుమార్ తెలిపారు.

జేఎన్‌టీయూ డైరెక్టర్లకు స్థానచలనం

హైదరాబాద్ సిటీ, మే 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో పలు విభాగాల డైరెక్టర్లకు స్థాన చలనం కల్పిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఆర్అండ్‌డీ డైరెక్టర్‌గా ఉన్న కంప్యూటర్ సైన్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ కామాక్షిప్రసాద్‌కు అకాడమిక్ అఫైర్స్ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. దీంతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సపోర్ట్ అండ్ డెవలప్‌మెంట్, యూజీసీ అఫైర్స్ విభాగాలకు ఆయన్ను ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా నియమించారు. అలాగే, అర్అండ్‌డీ విభా గం డైరెక్టర్‌గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎ.చెన్నకేశరెడ్డి నియమితులయ్యారు. యూజీసీ అఫైర్స్, అకాడమిక్ అఫైర్స్ విభాగాల బాధ్యతల నుంచి తాజాగా వైదొలిగిన డైరెక్టర్లను క్యాంపస్ కళాశాల్లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు.

'బీఓసీడబ్ల్యూ' పథకాన్ని అమలు చేయాలి'

పేట్‌బషీరాబాద్, మే 15 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం బీఓసీడబ్ల్యూ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని లేబర్ సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కందాడి సుదర్శన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఆయన తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి అదనపు కమిషనర్ డాక్టర్ గంగాధర్‌ను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఉన్న కార్మికుల బీమా కోసం బీఓసీడబ్ల్యూ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దీని వల్ల భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

క్యాప్ జెమినీతో 'బీవీఆర్ఐటీ' ఇంజినీరింగ్ కాలేజీ ఎంఓయూ

నిజాంపేట్, మే 15 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల, గ్లోబల్ బిజినెస్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్మేషన్ పార్టనర్ అయిన క్యాప్ జెమినీతో అవగాహన ఒప్పందం చేసుకుంది. బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రెండు సంస్థల ప్రతినిధులు అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. విద్య, పరిశ్రమ అవసరాల మధ్య గల ఖాళీలను భర్తీ చేయడంలో రెండు సంస్థల నిబద్ధతను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇరు సంస్థల ప్రతినిధులు శ్రీవిష్ణు, విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ఆదిత్య విశ్వం, క్యాప్ జెమిని ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సమీర్‌షా, వైస్ ప్రెసిడెంట్ వినోద్‌జౌన్, సీనియర్ డైరెక్టర్ నితీష్‌రంజన్, సీనియర్ మేనేజర్ తేజావి, సతీష్ చంద్ర పాలుటూరి, సునీల్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి

తిరంగా యాత్రను జయప్రదం చేయాలి

● బీజేపీ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి

పేట్‌బషీరాబాద్, మే 15 (ఆంధ్రజ్యోతి): తిరంగా యాత్రలో ప్రజలు, నాయకులు పాల్గొనాలని జయప్రదం చేయాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కోరారు. కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్‌లో గురువారం బీజేపీ కార్యకర్తలతో తిరంగా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌లో మన భద్రతా బలగాలు పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిన సందర్భంగా ఈ నెల 17న సాయంత్రం 5 గంటలకు ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహం నుంచి వివేకానంద్ విగ్రహం వరకు తిరంగా యాత్రను నిర్వహించనున్నట్టు తెలిపారు. బీజేపీ నాయకులతో పాటు ఇతర పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొని తిరంగా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొల్లి మాధవి, జయశ్రీ, గిరివర్ధన్‌రెడ్డి, చారి, పద్మయ్య, భరత్‌సింహారెడ్డి, సతీష్‌సాగర్,శివాజీరాజు, సరితారావు, అర్బన్ జిల్లా కార్పొరేటర్లు. డివిజన్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

దుండిగల్, మే 15 (ఆంధ్రజ్యోతి) : రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని టాటా ఏసీ వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. దుండిగల్ గ్రామానికి చెందిన యాప్రాల కృష్ణ (52) గురువారం ఉదయం 8 గంటలకు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో ఉన్న పోచమ్మ గుడి వద్దకు నడుచుకుంటూ వెళ్తుండగా, టాటా ఏసీ వాహనం ఢీకొట్టింది. తలకు తీవ్రగాయం కావడంతో కృష్ణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అదే సమయంలో రోడ్డుపై వెళ్తున్న అతడి బంధువు ఆనంద్‌కుమార్ కృష్ణ మృతి చెందడాన్ని చూసి అతడి కుమారుడు యాప్రాల్ రాజేష్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. వెంటనే మృతుడి కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కాగా, టాటా ఏసీ వాహనం డ్రైవర్ జె.నర్సింగరావు మద్యం మత్తులో వాహనాన్ని నడిపి తన తండ్రిని ఢీకొట్టాడని మృతుడి కుమారుడు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని , పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీకి ఆసుపత్రికి తరలించారు.

భవనం సీజ్ చేసినా పనులు చేయడంపై ఆగ్రహం

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): వసంతనగర్‌లో ప్లాట్‌నెంబర్ 263కు రెండుసార్లు నోటీసులు ఇచ్చి సీజ్ చేసినా పనులు జరగడంపై మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న కేపీహెచ్‌బీ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సదరు భవనాన్ని ఈనెల 16న 10.30గంటలకు కూల్చివేస్తున్నామని అందుకు సంబంధించి పోలీసుల బందోబస్తు ఇవ్వాలని కోరారు. సీజ్ చేసినా వాటిని తొలగించి పనులుచేయడంపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారి నుంచి సర్కిల్ అధికారులకు తీవ్ర ఒత్తిడి నెలకొంది



లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

పేదలకు ఆపన్నహస్తం సీఎం రిలీఫ్ ఫండ్

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా మారిందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం వివేకానందనగర్‌లో తన కార్యాలయంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 మందికి మంజూరైన రూ.20,47,000 అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. సీఎం పేదల పక్షపాతి అని, సీఎం సహాయనిధి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది బిల్లులు చెల్లించలేని వారికి వెన్నుదన్నుగా నిలుస్తుందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలన్నారు.

హజ్ యాత్రికులకు సత్కారం

చందానగర్, మే15 (ఆంధ్రజ్యోతి): సౌదీ అరేబియాలోని మక్కాను సందర్శించేందుకు వెళుతున్న పలువురు ముస్లింలను గురువారం చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. వేమనరెడ్డి కాలనీలోని కార్పొరేటర్ స్వగృహంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడిగాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి యాత్ర సంపూర్ణంగా జరగాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముస్లింకు అతి పవిత్రమైన యాత్ర మక్కా అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి వేలాదిమంది ఈ యాత్రకు వెళుతారని మక్కాకు వెళ్లేవారికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో హజ్‌యాత్రికులు అక్తర్, అక్బర్‌ఖాన్, ఖలీద్, నమీమ్, షమీ, నాయకులు నరేందర్ బల్లా, అంజద్‌పాషా, యూసుఫ్ పాషా, లలీభాయ్, ఖలీద్‌పాషా, సాజిద్, షఫీ తదితరులు ఉన్నారు.

జేఎన్‌టీయూ డైరెక్టర్లకు స్థానచలనం

హైదరాబాద్ సిటీ, మే 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో పలు విభాగాల డైరెక్టర్లకు స్థాన చలనం కల్పిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఆర్అండ్‌డీ డైరెక్టర్‌గా ఉన్న కంప్యూటర్ సైన్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ కామాక్షిప్రసాద్‌కు అకాడమిక్ అఫైర్స్ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. దీంతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సపోర్ట్ అండ్ డెవలప్‌మెంట్, యూజీసీ అఫైర్స్ విభాగాలకు ఆయన్ను ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా నియమించారు. అలాగే, అర్అండ్‌డీ విభా గం డైరెక్టర్‌గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎ.చెన్నకేశరెడ్డి నియమితులయ్యారు. యూజీసీ అఫైర్స్, అకాడమిక్ అఫైర్స్ విభాగాల బాధ్యతల నుంచి తాజాగా వైదొలిగిన డైరెక్టర్లను క్యాంపస్ కళాశాల్లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు.

భవనం సీజ్ చేసినా పనులు చేయడంపై ఆగ్రహం

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): వసంతనగర్‌లో ప్లాట్‌నెంబర్ 263కు రెండుసార్లు నోటీసులు ఇచ్చి సీజ్ చేసినా పనులు జరగడంపై మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న కేపీహెచ్‌బీ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సదరు భవనాన్ని ఈనెల 16న 10.30గంటలకు కూల్చివేస్తున్నామని అందుకు సంబంధించి పోలీసుల బందోబస్తు ఇవ్వాలని కోరారు. సీజ్ చేసినా వాటిని తొలగించి పనులుచేయడంపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారి నుంచి సర్కిల్ అధికారులకు తీవ్ర ఒత్తిడి నెలకొంది.

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో రోడ్లపైనే పారుతున్న మురుగు
- పట్టించుకోని అధికారులు

చందానగర్, మే15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా నెలకొంది. నెలల తరబడి రోడ్లపై మురుగు పారుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. సమస్యను పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీ బీరప్ప దేవాలయం వెనుక రోడ్డు నుంచి చెరువు వరకు 20 రోజులుగా మ్యాన్‌హోల్స్ నుంచి మురుగు రోడ్డుపై పారుతోంది. దీంతో ఈ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. ఈ సమస్యను పరిష్కరించాలంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు కిమ్మనడంలేదు. జలమండలి అధికారులు స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



హఫీజ్‌పేట్ డివిజన్ హుడాకాలనీలో రోడ్డుపై నిలిచిన మురుగు

హుడా కాలనీలో..

హఫీజ్‌పేట్ డివిజన్ హుడాకాలనీలో వారం రోజుల నుంచి డ్రైనేజీ నీరు రోడ్డుపై ఏరులై పారుతోంది. చందానగర్ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి గంగారం చౌరస్తాకు వెళ్లే రహదారిలో జలమండలి కార్యాలయానికి కొద్ది దూరంలో మురుగు పారుతున్నా సంబంధిత అధికారులకు కనిపించడం లేదు.



పాపిరెడ్డి కాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

కైలాష్‌నగర్ కాలనీలో..

చందానగర్ డివిజన్ కైలాష్‌నగర్ కాలనీలో డ్రైనేజీ మురుగు రోడ్డుపై పారుతోంది. కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి పోచమ్మ దేవాలయం ముందు రోడ్డులో మ్యాన్‌హోల్ నుంచి డ్రైనేజీ మురుగు పొంగుతోంది. గత 20 రోజుల నుంచి ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

సమస్య పరిష్కారం కోసం కృషి

చందానగర్ సర్కిల్‌లో డ్రేనేజీ సమస్య ఉందని తమ దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేస్తా. సమస్యను నేరుగా జలమండలి టోల్‌ఫ్రీ 155313లలో కూడా సంప్రదించవచ్చు. -నారాయణ, హఫీజ్‌పేట డివిజన్‌జలమండలి జీఎం



తిరంగా ర్యాలీ సన్నాహక సమావేశంలో రాజేశ్వర్‌రావుతో బీజేపీ నాయకులు

తిరంగా ర్యాలీని విజయవంతం చేద్దాం : వడ్డేపల్లి

బాలానగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17న ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కొంపల్లి ఏ.ఎం.ఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల మతాలు, పార్టీల కతీతంగా ప్రజలు అన్ని పార్టీల నాయకులు తిరంగా ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ సమైక్యత భావాన్ని సగర్వంగా చాటాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు.

ప్రేమించిన అమ్మాయి దక్కలేదని..

ప్రియురాలి భర్తను హత్య చేసిన నిందితుడి అరెస్టు



నిందితుడు పవన్



కేసు వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): ప్రేమించిన అమ్మాయి దక్కకపోగా, వివాహం చేసుకొని తన ముందే సంతోషంగా ఉండటం ఓర్చుకోలేక ఆమె భర్తను హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ వివరాలు వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామం అడవిపూడికి చెందిన పంపన అయ్యప్ప స్వామి అలియాస్ పవన్‌కుమార్ (27) సుమారు 8ఏళ్ల క్రితం తమ ఊరికే చెందిన శ్రావణ సంధ్యను ప్రేమించాడని, ఆమెను వివాహం చేసుకోవాలని భావించగా యువతి తల్లి అందుకు నిరాకరించి వెంకటరమణకు ఇచ్చి వివాహం చేశారని తెలిపారు ప్రేమించిన యువతి దక్కకపోవడంతో పవన్‌కుమార్ మద్యానికి బానిసయ్యాడన్నారు. ఈ క్రమంలో బతుకు దెరువు కోసం తమ గ్రామం నుండి ఆరునెలల క్రితం వెంకటరమణ తన భార్యతో కలిసి కేపీహెచ్‌బీ కాలనీ భగత్‌సింగ్‌నగర్‌కు వచ్చి జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. పవన్ సైతం ఊరి నుండి వచ్చి వారికి సమీపంలోని సర్దార్‌పటేల్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడని, ఇటీవల వపన్‌కు శ్రావణ సంధ్య కనిపించడంతో ఆమె వెనుకాల పడగా, తన భార్యకు దూరంగా ఉండాలని వెంకటరమణ పలుమార్లు పవన్‌ను హెచ్చరించాడన్నారు. తాను ప్రేమించిన అమ్మాయి తన కళ్లముందే భర్తతో సంతోషంగా ఉండటం, తనను కలిసేందుకు యత్నిస్తే భర్త అడ్డుపడుతుండటంతో పవన్ వెంకటరమణ అడ్డు తొలగించుకోవాలని భావించాడని తెలిపారు. ఈనెల 11న వెంకటరమణ తన తోడల్లుడు ఇంటిలో ఉండగా పక్కనే ఉన్న పార్క్‌లో పవన్ తన నలుగురు స్నేహితులతో కలిసి మద్యం తాగి అల్లరి చేయగా వెంకటరమణ వారిని వారించాడని తెలిపారు. ఇదే అదునుగా భావించిన పవన్ తనవద్ద ఉన్న కత్తితో వెంకటరమణ ఛాతీపై దాడి చేయగా తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు హత్యకు సహకరించిన నలుగురిని రెండురోజుల క్రితం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా పవన్‌ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు పవన్ నుండి సెల్‌ఫోన్, కత్తి స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. హత్య కేసును చేధించడంలో ప్రతిభ చూపిన పోలీసులను డీసీపీ అభినందించారు.

పెళ్లి పేరుతో మోసం.. యువకుడి రిమాండ్

రాయదుర్గం, మే15 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ యువతిని మోసంచేసి ఆ తర్వాత ముఖం చాటేసిన వ్యక్తిని రాయదుర్గం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ పంచవటి కాలనీకి చెందిన 25 ఏళ్ల ఒక ప్రైవేటు ఉద్యోగినికి వనస్థలిపురంకు చెందిన సుమన్(29) అనే వ్యక్తితో 2024 సెప్టెంబర్‌లో ఎంగేజ్‌మెంట్ జరిగింది. అప్పటి నుండి ఇద్దరూ తరచూ ఫోన్‌లో మాట్లాడుకునే వారు. ఎలాగూ పెళ్లి చేసుకుంటున్నామని సుమన్ ఆమెతో పలుమార్లు కలిశాడు. పెళ్లి చేసుకుందామని ఆమె అడిగితే తనకు ఈ పెళ్లి ఇష్టం లేదని, ఏం చేసుకుంటావో చేసుకోమని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇదే విషయంపై సుమన్ కుటుంబ సభ్యులను నిలదీస్తే వారు పెండ్లికి నిరాకరించారు. తనను పెళ్లి పేరుతో చీటింగ్ చేసిన సుమన్‌పై ఆమె రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని సుమన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు.

బాచుపల్లి బంగారం వర్తకుడిపై కేసు నమోదు

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): హోల్‌సేల్ బంగారు దుకాణాల వర్తకుల నుండి గోల్డ్ తీసుకొని వారికి సకాలంలో డబ్బులు చెల్లించకుండా ఓ వ్యాపారి గోల్డ్‌తో సహా ఉడాయించిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో చోటుచేసుకుంది. రాజస్థాన్‌కు చెందిన నితీష్‌జైన్ ప్రగతినగర్‌లో కుటుంబంతో సహా నివాసం ఉంటూ చేతన్ జూవెలరీస్ దుకాణం నిర్వహిస్తున్నాడు. నితీష్‌జైన్, బంగారు టోకు వర్తకుల నుండి బంగారం అరువుకు తీసుకొని, వినియోగ దారులకు విక్రయించి తిరిగి వారికి డబ్బులు చెల్లించేవాడు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నెంబర్2లోని రిషబ్ జువలర్స్ నుండి సుమారు 500 గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకొని వెళ్లి ఆరు నెలలు గడిచినా డబ్బులు చెల్లించలేదు. 10వ తేదీన నుండి నితీష్ తన దుకాణం తెరవక పోవడం, ఇంటికి కూడా తాళం వేసిఉంది. కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా స్విచ్ ఆఫ్ రావడంతో తాము మోసపోయామని గ్రహించి జువలర్స్ యజమానులపై గురువారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రగతి నగర్‌లో రాధారాణి అనే మహిళ రూ.32 లక్షల విలువైన బంగారు ఆభరణాలు తయారీ చేసేందుకు ఆర్డర్ ఇవ్వగా, ఆ మొత్తం తీసుకొని ఉడాయించడటంతో బాధితురాలు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదుచేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇదేవిధంగా నితీష్‌జైన్ పలువురు వ్యాపారులు, వినియోగ దారుల నుండి బంగారం, డబ్బులు పెద్ద మొత్తంలో తీసుకుని ఉడాయించినట్లు తెలుస్తుంది.

జూన్ 6న సామూహిక ఉపనయన మహోత్సవం

ఖైల్‌కాలనీ, మే 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో జూన్6న సామూహిక ఉపనయన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని సమాఖ్య బీహెచ్ఈఎల్ శాఖ అధ్యక్షుడు ఎంవి.శాస్త్రి తెలిపారు. ప్రతీ ఏటా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమంల్లో భాగంగా ఉపనయన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మలక్‌పేట్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామిదేవస్థానం ప్రాంగణంలో మహోత్సవం జరుగుతుందని తెలిపారు. వేడుకలో పాల్గొనదలచిన వారు ఈ నెల 25వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 9490167878కు సంప్రదించాలని కోరారు.



వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భవ్యాస్ ఆనంద్ ప్రసాద్ దంపతులు

ఘనంగా భూసమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం

వార్షిక బ్రహ్మోత్సవాలు

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): శ్రీశ్రీ భూసమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం భవ్యాస్ తులసీ వనంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు స్వామి వారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవనం, అగ్ని ప్రతిష్ఠ, వాస్తు హోమం, ధ్వజారోహణం, శేషవాహనోత్సవ కార్యక్రమాలు టీటీడీ ఆగమ పండితులచే ఘనంగా నిర్వహించారు. ఆనంద్ ప్రసాద్, కృష్ణకుమారి దంపతుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో తులసీవనం వాసులు, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో స్వామివారు



జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

అమ్మనగర్ తండా వాసులను ఆదుకోండి

ఫతేనగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): అమ్మనగర్ తండా వాసులకు డబల్ బెడ్రూంలు ఇచ్చి ఆదుకోవాలని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌ను కోరారు. ఫతేనగర్ డివిజన్‌కు చెందిన అమ్మనగర్ తండా వాసులతో కలిసి కార్పొరేటర్ జీహెచ్ఎంసీ కమిషనర్‌ను గురువారం ఉదయం కలిశారు. నాలా పక్కనే ఉన్న గుడిసెల్లో నివాసముంటూ కంపును భరిస్తూ దుర్భర జీవితం గడుపుతున్న వారిని ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. అమ్మనగర్‌లో 130 కుటుంబాలు ఉంటాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లక్కీ డిప్ ద్వారా డబల్ బెడ్రూంలు ఇచ్చేందుకు 65 మందిని ఎంపిక చేసినట్లు గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డబల్ బెడ్రూం ఇండ్ల ఊసే లేదని ఆరోపించారు. నాలా పక్కనే బతుకులీడుస్తున్న బస్తీ వాసులకు కైత్లాపూర్ నిర్మించిన డబల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ బస్తీ వాసులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు గౌడ నాయక్, మోత్యానాయక్, పీటర్‌నాయక్, గంసు, పార్వతమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 15 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ నవజీవన్‌నగర్‌లో ఉన్న విజయగణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇప్పటి వరకు ఆలయంలో ఉన్న విగ్రహాన్ని మార్చి గురువారం లక్ష్మీగణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజల్లో బీజేపీ నాయకులు

ఉమామహేశ్వర స్వామి ఆలయంలో జరిగిన లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, బీజేపీ నాయకులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్, బీజేపీ నాయకులను పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో నవజీవన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి రాజూపటేల్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



నాలా పూడికతీత పనుల పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ఓపెన్‌నాలా పూడికతీత పనుల పరిశీలన

హైదర్‌నగర్, మే15 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తత్రేయకాలనీ నుండి ఎల్లమ్మచెరువు వరకు ఉన్న ఓపెన్ నాలా పూడికతీత పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఓపెన్ నాలా పూడికతీత పనులను వర్షాకాలానికి ముందే పూర్తిచేస్తామన్నారు. వరదనీరు సాఫీగా వెళ్లేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు గుడ్ల శ్రీనివాస్, జగదీష్, పోశెట్టిగౌడ్, రవీందర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

అంధకారంలో ఎంఐజీ పార్కు

- ఎంఐజీ కాలనీ పార్కులో కానరాని విద్యుత్ దీపాలు
- రాత్రిళ్లు అసాంఘిక కార్యకలాపాలు
- పట్టించుకోని అధికారులు..ప్రజాప్రతినిధులు

ఖైల్‌కాలనీ, మే 15 (ఆంధ్రజ్యోతి): భారతీ నగర్ డివిజన్ పరిధిలోగల భెల్ ఎంఐజీకాలనీలోని పార్కుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి, ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తామన్న ప్రజా ప్రతినిధుల వాగ్దానాలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. డివిజన్ పరిధిలో అతి పెద్ద పార్కులున్న కాలనీగా గుర్తింపు పొందినప్పటికీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారడం పాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. ఎంఐజీకాలనీ ఫేజ్-1లో ప్రజల ఆహ్లాదం కోసం ప్రభుత్వం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసింది. విద్యుత్ దీపాలు లేకపోవడం, చిన్నారుల ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు పూర్తిగా విరిగి పోవడంతో పార్కులకు వచ్చేవారి సంఖ్య నానాటికీ తగ్గుముఖం పడుతోంది. పార్కులను అభివృద్ధి పరచి, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు ఎన్నిసార్లు నాయకులకు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ కనీస స్పందన కరువైందని పలువురు వాపోతున్నారు.దీంతో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాల్సిన పార్కులు అలంకారప్రాయంగా మారాయి.



చీకటికావడంతో బోసిపోయిన క్రీడాప్రాంగణం

పచ్చదనంతో కళకళ లాడుతున్న పార్కుల్లో అడుగు పెట్టాలంటే కాలనీ వాసులు జంకుతున్నారు. ఎక్కడ చూసినా పాముల సంచారం.. చెట్ల పొదల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండడం ఇందుకు ప్రధాన కారణం. పార్కుల్లో కనీసం ఒక్క విద్యుత్ దీపం సైతం వెలగక పోవడంతో చీకటి పడితే చాలు పోకిరీలు చేరి, పార్కుల్లో చిందులేస్తూ స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కాలనీలో గల ఫేజ్-1 ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద గల పార్కు, జి-పార్కుల్లో కనీసం ఒక్క విద్యుత్ దీపం సైతం లేకపోవడంతో స్థానికులు పార్కులకు వెళ్లాలంటే జంకుతున్నారు.



విద్యుత్ దీపాలు లేక అంధకారంతో పార్కు

పెద్దపెద్ద చెట్లు ఎదిగి పాములు, కీటకాలకు నిలయంగా మారాయి. కనీసం విద్యుత్ దీపాలు సైతం లేకపోవడంతో పార్కుకు వచ్చేవారు వెనుతిరిగి పోతున్నారు. పాముల సంచారం అధికంగా ఉండడంలో కాలనీవాసులు పార్కులకు రావాలంటే జంకుతున్నారు. కాలనీలో గల ప్రధాన పార్కుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి, సుందరీకరణ పనులు చేపట్టాలని కోరుతున్నారు.